# యువత కొరకు కోవిడ్-19 వ్యాక్సిన్‌లు సమ్మతిని అర్థం చేసుకోవడం

Vaccinate WA
CovidVaccineWA.org

కోవిడ్-19 వ్యాక్సిన్‌లు ఇప్పుడు 5 నుంచి 17 సంవత్సరాల వయస్సు ఉన్న యువతకు లభ్యమవుతోంది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉండే వ్యక్తులు వ్యాక్సిన్ పొందడానికి చాలామంది ప్రొవైడర్‌లకు తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి సమ్మతి అవసరం. అయితే, మీరు 18 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉండి, మీ తల్లిదండ్రుల నుంచి స్వతంత్రంగా ఉన్నట్లయితే, మీరు కొన్ని సందర్భాల్లో మీ కొరకు సమ్మతి తెలియజేయవచ్చు లేదా తల్లిదండ్రులు లేదా సంరక్షకుడితో కాకుండా గృహ అస్థిరతను ఎదుర్కొంటున్నట్లయితే మీ స్కూలు ద్వారా సమ్మతి పొందవచ్చు. స్టేట్ చట్టం కింద అనుమతించే విభిన్న రకాలైన సమ్మతి, మీకు సేవలందించే ఒక ప్రొవైడర్‌ని ఎలా కనుగొనాలి, మరియు మీ వ్యాక్సిన్ అపాయింట్‌మెంట్‌ల కొరకు ఎలా సిద్ధం కావాలనేది ఈ డాక్యుమెంట్ చూపుతుంది.

## మీరు కొరకు సమ్మతిని ఇవ్వగల వయోజనులు:



- తల్లిదండ్రులు
- సంరక్షకుడు లేదా చట్టపరమైన కస్టోడియన్
- ఇంటి వెలుపల ప్లేస్‌మెంట్‌లో బిడ్డకు వైద్య సంరక్షణకు సమ్మతించడానికి కోర్టు అధికారం ఇచ్చిన పెంపుడు తల్లిదండ్రులు లేదా ఇతర వ్యక్తి (ఛాప్టర్ 13.32A లేదా 13.34 Revised Code of Washington (RCW, వాషింగ్టన్ యొక్క సవరించిన కోడ్))
- మీ కొరకు ఆరోగ్య సంరక్షణ నిర్ణయాలు తీసుకోవడానికి సంతకం ద్వారా అధికారం పొందిన వ్యక్తి
- ఆరోగ్య సంరక్షణకు బాధ్యత వహించే బంధువు
- స్కూలు నర్సు, కౌన్సిలర్, లేదా హోమ్‌లెస్ లయజన్ (ఒకవేళ మీరు ఫెడరల్ McKinney-Vento Homeless Education Act కింద నిరాశ్రయులుగా నిర్వచించినట్లయితే)*

## ఈ దిగువ సందర్భాల్లో మీకు మీరు సమ్మతిని ఇచ్చుకోవచ్చు:



- **మీరు చట్టబద్ధంగా విముక్తి పొందారు.** మీరు 16 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండి, నీది తల్లిదండ్రుల నుండి విముక్తి కొరకు వారు దాఖలు చేశారు మరియు మంజూరు చేయబడింది.
- **చట్టబద్ధంగా విముక్తి పొందిన లేదా వయోజనుడిని వివాహం చేసుకున్న యువత.**
- **మీరు** Mature Minor Doctrine (మెచ్యూర్ మైనర్ డాక్ట్రేన్) **కింద మెచ్యూర్ మైనర్‌అని ప్రొవైడర్ నిర్ధారిస్తాడు.****

### *మెక్ కిన్నీ-వెంటో ఉపయోగించి సమ్మతిపై మరింత సమాచారం:

నిరాశ్రయుడైన యువత లేదా తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి భౌతిక కస్టడీలో లేని యువ వయోజనుడు (McKinney-Vento homeless education act కింద నిర్వచించినట్లుగా – ఇంగ్లీష్ మాత్రమే) కొరకు వ్యాక్సినేషన్‌ల కొరకు సమ్మతిని అందించడానికి, స్టేట్ చట్టం కింద, స్కూలు నర్సులు, స్కూలు కౌన్సిలర్‌లు, మరియు హోమ్‌లెస్ స్టూడెంట్ లయజన్‌లకు అధికారం ఇవ్వబడుతుంది.

**రిసోర్స్ లింక్:** *ద నేషనల్ సెంటర్ ఫర్ హోమ్‌లెస్ ఎడ్యుకేషన్, నిరాశ్రయతను అనుభవిస్తున్న తోడు లేని విద్యార్థుల విద్యకు మద్దతు ఇస్తుంది,* https://nche.ed.gov/wp-content/uploads/2018/10/youth.pdf - ఇంగ్లీష్ మాత్రమే

### **Mature Minor Doctrine పై మరింత సమాచారం కొరకు:

కొంతమంది ప్రొవైడర్లు మైనర్‌లు వైద్య ప్రక్రియ పర్యవసానాలను అర్థం చేసుకోవడానికి లేదా ప్రశంసించడానికి సామర్థ్యం ఉన్నట్లయితే "మెచ్యూర్ మైనర్ డాక్ట్రేన్" కింద చెల్లుబాటు అయ్యే సమ్మతి ఇవ్వడానికి అనుమతిస్తుంది.

రోగి పరిణతి చెందిన మైనర్ కాదా అని నిర్ధారించడానికి, ప్రొవైడర్‌లు మైనర్ వయస్సు, తెలివితేటలు, పరిపక్వత, శిక్షణ, అనుభవం, ఆర్థిక స్వాతంత్ర్యం లేదా దాని లోపం, వయోజనుడిగా సాధారణ ప్రవర్తన మరియు తల్లిదండ్రుల నియంత్రణ నుంచి స్వేచ్ఛను మదింపు చేస్తారు.

## ప్రొవైడర్‌లు విభిన్న రీతుల్లో సమ్మతిని ఆమోదిస్తారు.

- మౌఖిక సమ్మతి (ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా)
- రాతపూర్వక సమ్మతి (ఒక ఫారం)
- కొంతమందికి రాతపూర్వకంగా మరియు మౌఖిక సమ్మతి రెండూ కావాలి.
- మీ కొరకు సమ్మతిని అందించే యువత నుంచి వ్యక్తిగతంగా సమ్మతి.

## వ్యాక్సిన్ పొందడానికి చిట్కాలు

- ◻ **వ్యాక్సిన్ లొకేటర్** (https://vaccinelocator.doh.wa.gov/?language=te) **మీద ఫిల్టరింగ్ ఆప్షన్‌లను ఉపయోగించండి లేదా ప్రొవైడర్ ఎలాంటి రకం సమ్మతిని ఆమోదిస్తారనేది చూడటానికి ప్రొవైడర్‌కు కాల్ చేయండి.** వ్యాక్సిన్ లొకేటర్‌పై ఉండే యూత్ ఫ్రెండ్లీ ఫిల్టరింగ్ ఆప్షన్‌లు మీ పరిస్థితికి పనిచేసే ప్రొవైడర్‌ని కనుగొనడానికి మీకు సాయపడతాయి. ఉదాహరణకు, మీకు సమ్మతిని అందించడానికి ఒక వయోజనుడు ఉన్నప్పటికీ, అపాయింట్‌మెంట్‌కు మీతో రాలేకపోయినట్లయితే, రాతపూర్వక సమ్మతిని ఆమోదించే ప్రొవైడర్‌ని కనుగొనండి.
- ◻ **ఆన్‌లైన్‌లో ఫారాన్ని నింపగల తల్లిదండ్రులు/సంరక్షకులు మీకు లేనట్లయితే,** వాక్ ఇన్‌లు లేదా కాల్ చేయడం ద్వారా అపాయింట్‌మెంట్‌ని ఇచ్చే వ్యాక్సిన్ లొకేషన్‌ల కొరకు చూడండి. ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకోవడానికి చాలామంది ప్రొవైడర్‌లు తల్లిదండ్రులు లేదా సంరక్షకుడు సమ్మతి ఫారాన్ని నింపాలని కోరతారు.
- ◻ **మీ స్కూలుతో చెక్ చేయండి.** మీరు ఇంటి విషయంలో అస్థిరత్వాన్ని ఎదుర్కొంటున్నట్లయితే, McKinney-Vento మీకు అప్లై చేయవచ్చు. (మరింత సమాచారం కొరకు ముందువైపు చూడండి) మీరు సమ్మతిని అందించడానికి స్కూలు నర్సు, స్కూలు కౌన్సిలర్, లేదా హోమ్‌లెస్ స్టూడెంట్ లయజన్‌తో పనిచేయవచ్చు.
- ◻ **మీరు ఇవాల్సిన అవసరం ఉన్న సమ్మతి రకం కొరకు సిద్ధం కావడం:**
  - ◻ మీ అపాయింట్‌మెంట్ సమయంలో ఎవరైనా పెద్దవారు ఉండాల్సిన అవసరం ఉంటే, వారితో సమన్వయం నెరపండి.
  - ◻ ప్రొవైడర్ రాతపూర్వక సమ్మతిని ఆమోదిస్తే, మీకు సమ్మతిని అందించే వ్యక్తి ఫారాన్ని ప్రింట్ చేసి, సంతకం చేయగలరా అని చూడండి.
  - ◻ మీరు విముక్తి పొందిన మైనర్ లేదా విముక్తి పొందిన మైనర్ లేదా వయోజనుడిని మైనర్‌ని వివాహం చేసుకుంటే, మీరు డాక్యుమెంటేషన్‌ని తీసుకొని రావాల్సి ఉంటుంది.
  - ◻ ఒకవేళ మీరు McKinney-Vento ఉపయోగించి సమ్మతిని పొందుతున్నట్లయితే, మరియు ప్రొవైడర్‌కు ప్రశ్నలు ఉంటాయని ఆందోళన చెందినట్లయితే, మీరు **సమాచారాంతర సమ్మతి చట్టం కాపీని తీసుకొని రావొచ్చు**: RCW 7.70.065 – **ఇంగ్లీష్ మాత్రమే** మరియు స్కూల్‌సకు నిర్ధిష్టమైన కంటెంట్‌ని హైలైట్ చేయండి. (చట్టానికి లింక్: https://app.leg.wa.gov/RCW/default.aspx?cite=7.70.065 – ఇంగ్లీష్ మాత్రమే). గమనిక: ఇది ఆవశ్యకత కాదు.
  - ◻ మీ కొరకు మీరు మెచ్యూర్ మైనర్ డాక్టరైన్ ద్వారా సమ్మతిని కోరుకుంటే, మీరు మీ తల్లిదండ్రుల నుంచి స్వతంత్రులు అని చూపించే సరైన డాక్యుమెంటేషన్ మరియు సమాచారాన్ని అందించాల్సి రావొచ్చు. ఇది ప్రొవైడర్‌లు అందరికి అవసరం లేదు, అయితే సాయపడవచ్చు. కొంతమంది ప్రొవైడర్‌లు ఆన్‌సైట్‌లో మెచ్యూర్ మైనర్ నిర్ధారణ చేయరు, అయితే ఇంతకు ముందు ప్రొవైడర్‌ల నుంచి మెచ్యూర్ మైనర్ నిర్ధారణలను ఆమోదిస్తారు.